మళ్లాది వెంకట కృష్ణయ్య కథ

వయసు విరిచింది

"అప్పుడే వచ్చేశావే?"

కాలేజీకి వెళ్ళిన గంటన్నరలో తిరిగి వచ్చేసిన కూతురు అర్చనని చూసి అడిగింది ఆమె తల్లి, తలుపు తెరచి.

"చాలా బేడ్ న్యూస్ మమ్మీ."

"ఏమైంది?" పాలిపోయిన అర్చన మొహం చూసి కంగారుగా అడిగింది ఆవిడ.

"అనిత ఆత్మహత్య చేసుకుంది."

పిడుగు పడినట్లు ఉలిక్కి పడింది అర్చన తల్లి.

"అనిత? ఏం చేసుకుంది?"

"ఆత్మహత్య. తెల్లవారు ఝామున."

అర్చన తల్లి ఆ వార్త విన్నాక నించోలేక కుర్చీలో కూర్చుండిపోయింది.

"ఎందుకు?" అడిగింది పెగుల్చుకుని.

ఇంకా పంపొమ్మిదేళ్ళయినా నిండని అనిత ఆవిడ కళ్ళముందు మెదిలింది కొద్ది క్షణాలు.

"ఏమో? ఇంకా తెలియదు."

ఆవిడ మనసు బాధతో నిండిపోయింది.

కొద్ది నిముషాలు మౌనంగా ఉండిపోయారు ఇద్దరూ.

"ఎలా?" అడిగింది అర్చనని ఆమె తల్లి.

"కిరసనాయిలు ఒంటిమీద పోసుకుని అంటించుకుందట."

"ఆత్మహత్య. తెల్లవారు ఝామున."

అర్చన తల్లి ఆ వార్త విన్నాక నించోలేక కుర్చీలో కూర్చుండిపోయింది.

"ఎందుకు?" అడిగింది పెగుల్చుకుని.

ఇంకా పంపొమ్మిదేళ్ళయినా నిండని అనిత ఆవిడ కళ్ళముందు మెదిలింది కొద్ది క్షణాలు.

"ఏమో? ఇంకా తెలియదు."

ఆవిడ మనసు బాధతో నిండిపోయింది.

కొద్ది నిముషాలు మౌనంగా ఉండిపోయారు ఇద్దరూ.

"ఎలా?" అడిగింది అర్చనని ఆమె తల్లి.

"కిరసనాయిలు ఒంటిమీద పోసుకుని అంటించుకుందట."

పచ్చగా, బొద్దుగా, ఎప్పుడూ సరదాగా జోక్స్ కట్ చేస్తూ మాట్లాడే అనిత శరీరం కాలి, మసి అయి, బొగ్గయి పోయింది అని తెలియగానే అర్చన తల్లి మనసు విలవిల్లాడిపోయింది.

"ఎంత భయంకరమయిన చావు?"

"కిరసనాయిలు పోసుకుని కాల్చుకుంటే వెంటనే స్పృహ తప్పుతుందామ్మా? లేక చచ్చిపోయేదాకా బాధ అనుభవించాలా?" అడిగింది అర్చన తల్లిని.

9–6–82

ఆ ప్రశ్నకి సమాధానం తెలియదు ఆవిడకి. అయినా చెప్పింది.

"మన వేలుకి పొరపాటున నిప్పు తగిలితేనే 'అమ్మా' అంటాం. ఒళ్ళంతా కాలితే బాధగా ఉండదు మరి?"

"చాలామంది ఆస్పత్రికి వెళ్ళారు అనిత శవం చూడటానికి. నేనూ వెళ్ళి వస్తున్నాను."

"ఎలా ఉంది శవం?" అడిగింది ఆవిడ.

"చాలా భయంకరంగా ఉందట. ఎవర్నీ చూడనివ్వలేదు. అనిత అమ్మా, నాన్నా, తమ్ముళ్ళూ ఆస్పత్రిలోనే ఉన్నారు. పోలీస్ కేస్ అయిందట."

ఆ తర్వాత అర్చన తన గదిలోకి వెళ్ళి చీర విడిచి జీన్స్, షర్ట్ తొడుక్కుంది.

కాఫీ కలిపి తల్లికి ఒక కప్పు తీసుకువచ్చి ఇచ్చింది.

"అనిత ఇలాంటి పని చేస్తుందని ఎప్పుడూ అనుకోలేదు నేను." చెప్పింది.

చాలాసేపు ఇద్దరూ అనిత గురించే మాట్లాడుకుంటూ ఉండిపోయారు.

మర్నాడు సాయంత్రం కాలేజీనించి అరున్నరకి వచ్చింది అర్చన.

"స్టూడెంట్స్ అంతా అనిత ఇంటికి వెళ్ళి వస్తున్నాం." చెప్పింది అర్చన.

"ఎందుకు ఆత్మహత్య చేసుకుందో తెలిసిందా?"

తల వూపి చెప్పింది అర్చన.

"ఉదయేష్ తెలీదు నీకు. అనిత బాయ్ ఫ్రెండ్....అనిత ప్రెగ్నెంట్ అయిందట. మూడో నెల దాటిందట. నాలుగు రోజుల క్రితం ఉదయేష్ అనితని ఒక నర్సింగ్ హోమ్‌కి తీసుకెళ్ళాడట అబార్షన్ చేయించడానికి. మూడో నెల దాటాక ప్రమాదం. అయినా చేస్తాం అన్నారట డాక్టర్లు. ప్రమాదం అనేసరికి అనితకి భయం వేసిందట. ఉదయేష్ ధైర్యం చెప్పినా ఒప్పుకోలేదట అబార్షన్‌కి."

బాయ్ ఫ్రెండ్!

ప్రెగ్నెన్సీ!!

అర్చన తల్లి తన కూతురి వంక కొన్ని క్షణాలు రెప్ప వాల్చకుండా చూసింది.

"అరెరె" అన్నది తర్వాత.

అంతే.

"పాపం! ఆస్పత్రిలో అబార్షన్‌కి ఒప్పుకోవాలా, వద్దా అని ఆలోచించిందట. అంతా సవ్యంగా జరిగితే ఫర్వాలేదు. కాని అక్కడ ఏమైనా అయితే ఆ సంగతి లోకంలో అందరికీ తెలుస్తుందని, తనకి చెడ్డపేరు వస్తుందని భయపడిందట."

"ఎలా తెలుసు నీకు?"

"పోలీసుల దగ్గరికి వెళ్ళి ఉదయేష్ జరిగింది చెప్పాడట నిన్న సాయంత్రం."

"ఏం చేస్తాడతను?"

"జూనియర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు."

"నువ్వు చూశావా?"

"చూశాను. ఒకసారి మేమంతా కలిసి సినిమా కెళ్ళాం."

కాసేపు మౌనంగా ఉండిపోయింది అర్చన తల్లి.

"ఆస్పత్రిలో ఏదయినా ప్రమాదం జరిగి మరణించేకంటె తనంతట తనే చచ్చిపోవడం మంచిదని అనుకుని ఆత్మహత్య చేసుకుందనుకుంటాను" చెప్పింది అర్చన.

"అతను పెళ్ళి చేసుకోనన్నాడా?"

"అనిత అక్కయ్యకి ఇంకా పెళ్ళి కాలేదుగా? ఏమో? ఆ సంగతి తెలియదు నాకు."

"అనవసరంగా తొందరపడింది."

"అయినా ఇలాంటి విషయాలు ఎవరితో చర్చిస్తుందేమిటి? ఎవరికీ తెలియదు ఉదయేష్ తనంతట తానుగా చెప్పేదాకా. కనీసం నాతో మాటమాత్రం కూడా చెప్పలేదు."

అర్చన తన గదిలోకి వెళ్ళిపోయింది. వెళ్ళుతున్న అర్చన వంక ఆలోచనగా చూసింది ఆవిడ.

ఆవిడకి అర్చన చెప్పిన రెండు మాటలు పదే పదే గుర్తుకు వస్తున్నాయి.

మొహమాటం...సిగ్గు...

"జ్ఞానేశ్వర్ నీ బాయ్ ఫ్రెండ్. అతనితో హద్దుమీరకు. అనిత ఉదయేష్ విషయంలో తొందరపడ్డట్టుగా ఆ తర్వాత ఏదైనా అంటే గింజుకోవాలి."

ఆ మాటలు సూటిగా తన కూతురికి చెప్పలేకపోయింది అర్చన తల్లి.

'ఇంత అసహ్యంగా నా గురించి ఆలోచిస్తున్నావా?' అన్నట్లు చూస్తే? జీవితాంతం తనని ఆ బాధ వదలదు.

చెప్పకపోతే, ఏదయినా మంచుకు వస్తే? సిటీలో పుట్టి పెరగడంతో ఆమెకి ఇచ్చిన స్వతంత్రం ఇప్పుడు వెనక్కి తీసేసుకోవడం సాధ్యం కాదు.

రాత్రి ఎనిమిదిలోపు ఎప్పుడైనా రావచ్చు. జీన్స్, పంజాబీ డ్రెస్, కాఫ్తాన్,,, అన్ని రకాల మోడరన్ దుస్తులు ధరించవచ్చు. మగవాళ్ళతో స్నేహం చేయవచ్చు.



బాయ్‌ఫ్రెండ్.

ప్రెగ్నెన్సీ.

* * * *

అనిత మరణించి ఏడు వారాలు గడిచాయి. క్రమంగా అర్చన అనిత ఆత్మహత్య గురించి మరచిపోయింది—కొత్తల్లో తరుచు అనిత గురించే మాట్లాడినా.

అర్చనే కాదు, ఆమె చదివే కాలేజీలోని విద్యార్థులు, లెక్చరర్లు, లోకం అంతా మరిచిపోయింది—ఒక్క అనిత కుటుంబ సభ్యులు తప్ప.

అర్చన తల్లిమాత్రం ఆ సంగతి మరిచి పోలేదు.

మరిచి పోలేకపోయింది.

అర్చన తన కళ్ళముందు రోజూ కాలేజీకి, అప్పుడప్పుడు స్నేహితులంతో సినిమాలకి, షికార్లకి వెళ్ళి వస్తూండటంతో ఆవిడ మరిచిపోలేక పోతోంది.

అనిత వయసు, అర్చన వయసు ఒకటే.

అనితవన్నా తన కూతురు అర్చన స్వభావం దుడుకుదనం. ఆ వయసులోని అమ్మాయిల ఆలోచనలు ఎలా ఉంటాయో తెలుసు ఆవిడకి.

ఒకటి, రెండుసార్లు ప్రయత్నించింది. కాని అర్చనకి ఆ విషయం ఎలా చెప్పాలో తెలియలేదు.

ఆవిడని ఆ భయం పట్టుకుని పీడిస్తూంది. వాలుగైదుసార్లు ఇండైరెక్ట్‌గా అర్చనని హెచ్చరించింది. కాని తన కూతురికి అర్థమవలేదని గ్రహించింది.

తీవ్రంగా ఆలోచించసాగింది. ఒక్కగానొక్క కూతురిని పంథొమ్మిదేళ్ళనించి పెంచుతోంది. ఎలా?

చివరికి ఒక నిర్ణయానికి వచ్చింది అర్చన తల్లి. చక్కటి ఆలోచన కలిగింది ఆవిడకి.

మందు మందు అర్చన కూడా అనిత చిక్కుకున్నలాంటి పరిస్థితుల్లో చిక్కుకోకుండా ఉండేందుకు, అలాంటి పరిస్థితినించి కాపాడేందుకు ఆవిడకి ఒక మంచి ఆలోచన తట్టింది. 'ఒక రోజు' కోసం ఎదురు చూడసాగింది. చివరికి 'ఆ రోజు' వచ్చింది. లృప్తిగా నిట్టూర్చింది ఆవిడ.

రోజూ ఉదయం నిద్ర లేవగానే తన కూతురికి గ్లాసుడు పాలు ఇస్తూంది కాఫీ బదులుగా.

అది కాదు ఆవిడ తీసుకున్న నిర్ణయం.

ప్రతిరోజు ఇచ్చే డోసులో నెలకి ఇరవై ఒక్క రోజులు గర్భనిరోధక మాత్రలు పొడిని కలిపి కూతురికి ఇస్తూంది ఆవిడ. ★